# బోధన ఉపగమాలు, బోధనా పద్ధతులు

1. ఏదో ఓ దానిని ఆదరించడం, నిర్వహించడాన్ని ఏమంటారు?

జ. ఉపగమం

2. తరగతి గదిలో ఏదైనా విషయాన్ని బోధించే విధానాన్ని ఏమంటారు?

జ. ఉపగమం

3. ఉపాధ్యాయుడి ధోరణి తన కార్యక్రమంలోని వివిధాంశాలను స్థిరపరిచే ధోరణి?

జ. ఉపగమం

4. దేని ఆధారంగా ఉపాధ్యాయుడు బోధనా వ్యూహాలు, బోధనా పద్ధతులు రూపొందించుకుంటాడు?

జ. ఉపగమం

5. సాధారణంగా బోధనలో ఎన్ని అంశాలు ఉంటాయి? అవి ఏవి?

జ. మూడు అంశాలు.

1. బోధకుడు 2. బోధనాంశం 3. బోధనా వ్యూహం

6. అభ్యసకుని స్థాయికి, అభిరుచిని, పూర్వజ్ఞానాన్ని అభ్యాసకునిలోని ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని జరపవలసిన ప్రక్రియ?

జ. బోధన

7. క్రమమైన , తార్కికమైన ఫలప్రదమైన ఏర్పాటును సూచించేది?

జ. బోధనావ్యూహం

8. విద్యార్థుల ప్రజ్ఞను, విషయ స్వభావాన్ని, విద్యా సంస్థకు అందుబాటులో ఉన్న పరికరాలను, ఉపాధ్యాయుని మూర్తిమత్వాన్ని దృష్టిలోకి తీసుకొని ఎంపిక చేసుకునేది?

జ. బోధనా వ్యూహం

9. సరైన బోధనా వ్యూహాన్ని రూపొందించుకోవడానికి ఏ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి?

జ. సరళమైన వాటి నుంచి సంక్లిష్టమైనవి

తెలిసిన వాటినుంచి తెలియనివి

సులభమైన వాటి నుంచి కష్టమైనవి

మూర్తమైన వాటినుంచి అమూర్తమైనవి

నిర్దిష్టమైన వాటి నుంచి సాధారణమైనవి

మొత్తం నుంచి భాగాలకు

10. అభ్యసనానికి పునాది?

జ. ప్రేరణ

11. ఉపాధ్యాయుడు సరైన బోధనావ్యూహాన్ని ఎన్నుకోవడం ద్వారా విద్యార్థిలో దేన్ని కలిగించవచ్చు?
జ. ప్రేరణ

12. అభ్యసనాన్ని పెంపొందించే పునర్బలన చర్యలు?
జ. పొగడటం, గుర్తింపు, బహుమతులు

13. ఏ అంశాలను దృష్టిలో పెట్టుకొని బోధనా వ్యూహాన్ని ఎన్నుకోవాలి?
జ. అభ్యాసకుల సామర్థ్యం, వనరుల లభ్యత, ప్రవేశించేప్పటి ప్రవర్తన, సంస్థాగత వాతావరణం, ఉపాధ్యాయుల సంసిద్ధత, విద్యా ప్రణాళిక విషయ స్వభావాన్ని బట్టి చేరవలసిన గమ్యాలు

14. బోధనా పద్ధతి ఎలా ఉండాలి?
జ. సరళంగాను, నిర్వర్తించదగిందిగాను

15. తరగతిగదిలోని, వాస్తవిక సన్నివేశంలోని ఉపాధ్యాయుడి ప్రయోగాత్మక నుంచి రూపొందేది?
జ. బోధన ఉపగమం

16. ఉత్తమమైన ప్రణాళిక, సరైన బోధనా పద్ధతులు, ఉపాధ్యాయుల వల్ల సజీవంగా ఉంటుంది. ఇవి రెండూ లేకపోతే ఇవి నిర్జీవాలుగా తయారవుతాయి. అని తెలిపిన కమిషన్?
జ. సెకండరీ విద్యా కమిషన్

17. ఏ పదం ఒక క్రమానుగత తార్కిక అమరికను సూచిస్తుంది?
జ. పద్ధతి

18. బోధన సామాన్యంగా పిలిచే చర్యల వరుసక్రమంలోని లాంఛనమైన స్వరూపం పద్ధతి అని అన్నది?
జ. బ్రేడీ

19. విద్యార్థుల్లో ఏర్పడిన ఓ వర్గం పొందే అభ్యసనకు పథక రచనలోను, మార్గదర్శకత్వంలోను, దానిలో పాల్గొనడంలోను, దాని మూల్యాంకనంలోను, మనం ఏర్పరచుకునే ఓ ప్రక్రియ ?
జ. పద్ధతి

20. పద్ధతిలో ఎన్ని సోపానాలున్నాయి? అవి ఏవి?
జ. నాలుగు

1. పథక రచన 2. అదుపు చేయడం 3. నిర్వర్తించడం
4. నాయకత్వం వహించి ముందుకు తీసుకొని వెళ్లడం

21. అభ్యసన ప్రక్రియను నిర్దేశించడానికి ఉపాధ్యాయుడు అనుసరించే విధమే పద్ధతని నిర్వచించింది?
జ. వెస్లీ, రాన్స్టిలు

22. పనులు చేసే విధానాన్ని ఏమంటారు?

జ. పద్ధతి

23. బోధనకు మూలాంశాలు?

జ. ప్రసంగించడం, సలహాలివ్వడం

24. ఒక అనుకూల పద్ధతి ఎంపిక దేనిమీద ఆధారపడి ఉంటుంది?

జ. విద్యార్థుల ప్రజ్ఞాసూచిమీద, విషయస్వభావం మీద, సంస్థలో అందుబాటులో ఉన్న సామాగ్రి మీద, ఉపాధ్యాయుని సామర్థ్యం మీద

25. ఉపాధ్యాయుడు ఉపన్యాస పద్ధతి, పాఠ్యపుస్తక పద్ధతి, చర్చా పద్ధతి మొదలైన వాటిని ఉపయోగించడం వల్ల విద్యార్థి పొందేది?

జ. జ్ఞానం మాత్రమే

26. ప్రాజెక్టు పద్ధతి, సమస్యా పద్ధతి, ప్రయోగ పద్ధతి, వనరుల పద్ధతి, మొదలైన వాటి ద్వారా విద్యార్థిలో పెంపొందేవి?

జ. వైఖరులు, నైపుణ్యాలు

27. సాంఘికాధ్యయనాలను బోధించడంలో చాలా పురాతనమైన పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

28. సాంఘికాధ్యయనాల్లోని కొన్ని సంఘటనలను, ధోరణులను గురించి విద్యార్థులకు ప్రామాణికమైన, క్రమబద్ధమైన, ప్రభావవంతమైన సమాచారాన్ని అందజేయడానికి ఏ పద్ధతిని వాడుతారు?

జ. ఉపన్యాస పద్ధతి

29. ఏదైనా విషయాన్ని గురించి పదసంబంధమైన చిత్రాన్ని ప్రదర్శించే పద్ధతి?

జ. ఉపన్యాస పద్ధతి

30. భాషణాన్ని --- అని కూడా పిలుస్తారు?

జ. ఉపన్యాసం

31. ఉపన్యాసం ఒక బోధనా విధాన శాస్త్రపద్ధతి. ఇది ఉపాధ్యాయుడు ఒక ప్రత్యేకమైన అంశం(లేదా) సమస్యను గురించి వివరణను అందించడానికి ముందుగానే ఎంతో శ్రద్ధతో తయారుచేసుకొని లాంఛన ప్రాయంగా ఇచ్చే ప్రసంగం అని నిర్వచించినవారు?

జ. జెమ్స్ మైఖేల్ లీ

32. ఉపన్యాస పద్ధతిని --- అనికూడా అంటారు?
జ. చెప్పే పద్ధతి

33. ఉపన్యాస పద్ధతి సాఫల్యం ఉపాధ్యాయుడి దేనిపై ఆధారపడి ఉంటుంది?
జ. ప్రతిభపై, వ్యక్తిత్వంపై

34. పాఠ్యాంశంలోని సమీక్షా పూర్వక పరిచయాలను సింహావలోకనం చేయడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస పద్ధతి

35. విద్యార్థుల పఠనానికి సాయపడుతూ, జ్ఞానానికి అనుబంధ సమాచారాన్ని చేకూర్చడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస పద్ధతి

36. ఒక అంశానికి ఉన్న పూర్వ చరిత్రను చెప్పడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస పద్ధతి

37. విద్యార్థి సమయాన్ని పొదుపు చేయడానికి, అభిరుచులను ఉద్దీపింపచేయడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస

38. నియోజలాన్ని లేదా ప్రాజెక్టును, కార్యకలాపాన్ని స్వీకరించడానికి విద్యార్థులను తయారుచేయడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస పద్ధతి

39. సారాంశాన్ని తయారుచేసి, పాఠ్యాంశాన్ని సమీక్షించడానికి ఉపయోగించే పద్ధతి?
జ. ఉపన్యాస పద్ధతి

40. ఉపన్యాస పద్ధతిలో విద్యార్థుల ఆసక్తిని పెంచడానికి ఉన్ముఖీకరిస్తూ తర్వాత దశకు వారిని సిద్ధపరిచేది?
జ. ఉపన్యాస ప్రారంభ దశ, లేదా ప్రవేశం

41. ఉపన్యాస పద్ధతిలో ప్రవేశంలో ప్రధాన ఉద్దేశం?
జ. విద్యార్థుల్లో ఆసక్తిని పెంచి, ఉన్ముఖీకరించడం

42. ఉపన్యాసంలో ముఖ్యమైన దశ?
జ. అభివృద్ధి దశ

43. అభివృద్ధి దశ --- అనికూడా అంటారు?

జ. ప్రదర్శన దశ

44. విషయాన్ని వివరించడంలో ఉపాధ్యాయుడు ఉదాహరణలను, సాదృశ్యాలను, వివిధ వహన ఉపకరణాలను ఏ దశలో వినియోగిస్తాడు.?

జ. అభివృద్ధి దశ

45. ఉపన్యాస దశలో ఉపాధ్యాయుడు ఏ దశలో వివరించిన విషయంపై పునర్విమర్శ చేస్తాడు, సారాంశం చెప్పి, నల్లబల్లపై రాస్తాడు?

జ. ముగింపు దశ

46. సాంఘికాధ్యయనాల పాఠ్యాంశాలకు అందించే మార్గంగా యాదృచ్ఛిక రీతిలోని ఉపన్యాసం బోధనా పద్ధతుల్లోని ఒకానొక పద్ధతి మాత్రమే కాని, అదే ఒక పద్ధతి కాదు. దీనిని మరీ తరచుగా ఆశాపూర్వకంగా వాడకూడదు. అని చెప్పింది?

జ. వెస్లీ

47. ఏ పద్ధతిలో విద్యార్థి చైతన్యం లేని నిష్క్రియాశీలక శ్రోతగా మిగిలిపోతాడు?

జ. ఉపన్యాస పద్ధతి

48. విద్యార్థి విషయాలను ఉపాధ్యాయుడు చేసి చూపడం ద్వారా ఏ పద్ధతిలో నేర్చుకుంటాడు ?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

49. ఉపన్యసిస్తూ ప్రదర్శనల ద్వారా విషయాలను బోధించే పద్ధతిని ఏమంటారు?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

50. బోధనా పద్ధతుల్లో ఒక ఉత్కృష్టమైన పద్ధతి?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

51. నిజ జీవితానికి సంబంధించిన శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

52. ఆచరణకు ప్రాముఖ్యం ఉన్న శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

53. మంచి ప్రదర్శనకు ఉండాల్సిన లక్షణాలు?

జ. ప్రణాళిక రచన, లక్ష్యాలు, భౌతిక పరిస్థితులు, పరికరాలు

SAKSHI

55. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో సోపానాలు?

జ. ప్రణాళికా రచన, తయారీ, ఉన్ముఖీకరణం, విషయ ప్రదర్శనం, మూల్యాంకనం

56. సౌరకుటుంబం – గ్రహాల ఉపగ్రహాల భ్రమణం, పరిభ్రమణం, గ్రహణాలు, అగ్ని పర్వత ఉద్భేదనం, మొదలైనవి ఏ పద్ధతిలో బోధిస్తారు?

జ. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

57. సమస్యా పద్ధతికి మరో పద్ధతి?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

58. సమస్యా పరిష్కారం కనుక్కునే ప్రయోజనంతో ఒక కష్టాన్ని ఒక ప్రణాళికా బద్ధంగా ఎదుర్కొనే సన్నాహమే ?

జ. సమస్యా పరిష్కార పద్ధతి

59. సమస్యా పద్ధతి మానసిక స్థాయిలో విద్యార్థి ఒక తీర్మానాన్ని, నిగమనం చేయడానికి ప్రాధాన్యం ఇస్తుంది. ఈ పద్ధతి విద్యార్థుల స్వయం కృషికి ప్రేరణ ఇస్తుంది అని చెప్పిన రచయిత?

జ. బైనింగ్ అండ్ బైనింగ్

60. సమస్యా పద్ధతి పరిష్కారానికి అభ్యర్థించే సన్నివేశాలను సవాళ్లవలె సృజించి, దాని ఫలితంగా అభ్యసనాన్ని ప్రేరేపించే బోధనా పద్ధతి. ఇది ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా అనేక చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ, చివరగా పెద్ద సమస్యను పరిష్కరించే విధానం అని నిర్వచించినవారు?

జ. సి.వి. గుడ్

61. మనం బతికి ఉండడం, మన జీవనోపాధి సమస్యలను పరిష్కరించడం మీద ఆధారపడ్డాయి. మన ప్రస్తుత సమాజం వ్యక్తిగత నిర్ణయాల కంటే, సామూహిక నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ ధోరణి మనదైనిందిన జీవనానికి సంబంధించిన సమస్యలపై వ్యక్తం కావడం అని చెప్పినవారు?

జ. వాల్టర్ ఐ.సి. స్టంక్, రాబర్టు సి. మాక్సన్

62. సమస్యా పరిష్కార పద్ధతి ఎవరి కృషి వల్ల ఒక బోధనా పద్ధతిగా అభివృద్ధి చెందింది?

జ. జాన్ డ్యూయీ

63. సమస్యా పద్ధతిలో సోపానాలు రూపొందించింది?

జ. జాన్ డ్యూయీ

64. సమస్యా పరిష్కార పద్ధతి సోపానాలు?

జ. 1. సమస్యను నిర్వచించడం 2. సమస్యా విశ్లేషణ, ప్రాకల్పనల రూపకల్పన 3. బోగట్టా సేకరణ, అధ్యయనం 4. నిశ్చితాభిప్రాయాలకు రావడం

65. విద్యార్థి సేకరించిన సమాచారాన్ని వ్యవస్థీకరించి, సమస్యా పరిష్కారానికి ఉపయోగించే సమాచారాన్ని తార్కికంగా అమర్చడానికి సిద్ధపడటం సమస్యా పద్ధతిలోని ఏ సోపానంలో జరుగుతుంది?

జ. సమాచారాన్ని అన్వయించడం

66. సమస్యా పరిష్కారంలో ప్రముఖమైన దృక్పథాలు?

జ. ఆగమనాత్మక, నిగమనాత్మక, విశ్లేషణాత్మక, సంశ్లిష్టాత్మక దృక్పథాలు

67. విద్యార్థులు ప్రత్యక్ష ఉదాహరణలను, కొన్ని ప్రత్యేక విషయాలను పరిశీలించి సూత్రాలను కాని, సాధారణీకరణాలను కాని, సాధారణ నిర్ణయాలను కాని చేయడం ఏ దృక్పథం?

జ. ఆగమనాత్మక దృక్పథం

68. నిర్ధారించిన ఒక సార్వత్రిక సత్యం?

జ. ఆగమనాత్మక దృక్పథం

69. విద్యార్థులు కొన్ని ప్రత్యేక ఉదాహరణల నుంచి సాధారణీకరణాలకు వెళ్లడం దృక్పథంలో జరుగుతుంది?

జ. ఆగమనాత్మక దృక్పథం

70. ఒక తార్కిక పద్ధతి?

జ. ఆగమనాత్మక దృక్పథం

71. వాస్తవిక పరిశీలన, ఆలోచన, ప్రయోగాత్మకతలపై ఆధారపడి ఉండే దృక్పథం?

జ. ఆగమనాత్మక దృక్పథం

72. ఏ దృక్పథం వల్ల పిల్లల మానసిక క్రియాశీలతను పెంచి, వారిని బోధనాభ్యసన ప్రక్రియల్లో క్రియాశీలంగా పాల్గొనడానికి సాయపడుతుంది?

జ. ఆగమనాత్మక దృక్పథం

73. ఒక కొత్త నియమం బోధించేటప్పుడు ఏ దృక్పథం మంచిది?

జ. ఆగమనాత్మక దృక్పథం

74. సాధారణ స్థితి నుంచి ప్రత్యేక స్థితికి , అమూర్త స్థాయి నుంచి మూర్త స్థాయికి విద్యార్థుల అభ్యసన జరుగుతుంది. ఇది ఏ దృక్పథం?

జ. నిగమనాత్మక దృక్పథం

SAKSHI

75. విద్యార్థుల ఎక్కువ ఎత్తున ఉన్న ప్రదేశాలు చల్లగా ఉంటాయని తెలుసుకొని ఈ విషయాన్ని ప్రత్యేకమైన ఉదాహరణలను తీసుకొని నిరూపిస్తారు?

జ. నిగమనాత్మక దృక్పథం

76. సాధన, పునర్విమర్శ దశల్లో ఎక్కువ ప్రయోజనకరమైన దృక్పథం?

జ. నిగమనాత్మక దృక్పథం

77. సమస్యా పరిష్కారంలో వేగాన్ని, సామర్థ్యాన్ని పెంచేది?

జ. నిగమనాత్మక దృక్పథం

78. దేన్ని విద్యా పద్ధతిగా కూడా పిలుస్తారు?

జ. ఆగమనాత్మక దృక్పథం

79. నిరూపణకు, వివరణకు ఉపయోగించే పద్ధతి కాబట్టి దేనిని బోధనా పద్ధతి అనవచ్చు?

జ. నిగమనాత్మక దృక్పథం

80. నియమాలకు, నిర్వచనాలకు, సూత్రాలకు దారి తీసేది?

జ. ఆగమనాత్మక దృక్పథం

81. అవగాహనకు, అన్వేషణకు అనుకూల పద్ధతి?

జ. విశ్లేషణా దృక్పథం

82. తెలియని విషయాల నుంచి తెలిసిన వాటికి సాగిపోయేది?

జ. విశ్లేషణా దృక్పథం

83. తెలిసిన వాటి నుంచి తెలియని వాటికి సాగిపోయేది?

జ. సంశ్లేషణం

84. తీర్మానం నుంచి ప్రారంభించి మిథ్యావాదానికి పోయేది?

జ. విశ్లేషణా దృక్పథం

86. విద్యార్థుల్లో భావి జీవితంలో సమస్యలను ఎదుర్కొవడానికి శక్తులను, నైపుణ్యాలను పెంపొందించేది?

జ. సమస్యా పద్ధతి

87. ఊర్ధ్వముఖమైన ఆలోచనాగమనం?

జ. ఆగమనాత్మకం

88. అధోముఖమైన ఆలోచనా గమనం?

జ. నిగమనాత్మకం

89. జాన్‌డ్యూయీ ప్రతిపాదించిన వ్యవహారిక సత్తావాదంలో విద్యా తత్వ ఫలితం?

జ. ప్రక్షేపణ పద్ధతి లేదా ప్రకల్పన పద్ధతి

90. విద్యార్థులు 'జీవించడానికి నేర్చుకోక', 'జీవిస్తూ నేర్చుకోవాలి' అనే సూత్రంపై ఆధారపడిన పద్ధతి?

జ. ప్రక్షేపణ పద్ధతి

91. వాస్తవిక సన్నివేశంలో ఒక కార్యాన్నే పూర్తి చేయడానికి, భౌతిక, మానసిక కృత్యాలనుపయోగించే ప్రక్రియ ?

జ. ప్రక్షపణ పద్ధతి

92. సాంఘిక పరిసరాల్లో హృదయ పూర్వకంగాను, ఉద్దేశపూర్వకంగాను కొనసాగించే ఒక ప్రక్రియ ప్రాజెక్టు అని నిర్వచించిన వారు?

జ. డా. కిల్ పాట్రిక్

93. సహజమైన సన్నివేశంలో పూర్తి చేసిన సమస్యాత్మక కార్యకలాపం అని ప్రాజెక్టును నిర్వచించినవారు?

జ. జె.ఎ. స్టీవెన్ సన్

94. నిజజీవిత సన్నివేశంలో పథకం ప్రకారం విద్యార్థులు సాధించిన లక్షణాత్మక కృత్యమే ప్రాజెక్టు అని విశ్వసించినవారు?

జ. బైనింగ్ అండ్ బైనింగ్

95. పాఠశాల వాతావరణంలోనికి తీసకొని వచ్చిన జీవిత అంశమే ప్రాజెక్టు ?

జ. బిల్లార్డ్

96. ప్రాజెక్టు పద్ధతిలోని ప్రధాన సూత్రాలు?

జ. 1. ఉద్దేశ సూత్రం 2. కార్యకలాప సూత్రం 3. అనుభవ సూత్రం 4. వాస్తవికతా సూత్రం 5. స్వేచ్ఛా సూత్రం 6. ఉపయుక్తతా సూత్రం

97. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించడానికి, పథక రచన చేయడానికి, ఇతరుల సహకారంతో ప్రాజెక్టును నిర్వర్తించడానికి అవకాశాలను అందించే సూత్రం?

జ. కార్యకలాప సూత్రం

SAKSHI

98. విద్యార్థి వ్యక్తిగతంగా గాని, జట్లతోగాని పనిచేయడానికి తోడ్పడే ప్రాజెక్టు పద్ధతిలోని సూత్రం?

జ. అనుభవ సూత్రం

99. విద్యార్థులు వాస్తవిక జీవిత సన్నివేశాల్లో తమ సామర్థ్యాలను ఉపయోగించే అవకాశాలను పొందుతారు ఇది ప్రాజెక్టు పద్ధతిలోని ఏ సూత్రం?

జ. వాస్తవికతా సూత్రం

100. కార్యకలాపాల ద్వారా పొందిన జ్ఞానం ఉపయోగకరంగాను, ఆచరణాత్మకంగాను ఉండానేది ప్రాజెక్టులోని ఏ సూత్రం?

జ. ఉపయుక్తతా సూత్రం

101. ఉపయోగం, కార్యకలాపాల గరిష్ట సంఖ్య, వనరుల అందుబాటు, పొదుపు, ఉత్తమమైన అనుభవాలు మొదలైన లక్షణాలుగల పద్ధతి?

జ. ప్రక్షేపణ పద్ధతి

102. ప్రాజెక్టును నాలుగు రకాలుగా సూచించినవారు?

జ. కిల్ పాట్రిక్

103. గృహ నిర్మాణం, తోట పెంపకం, కర్మాగారం నమూనాను నిర్మించడం, లేదా బొమ్మను తయారుచేయడం మొదలైన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేటట్లు చేసే ప్రాజెక్టు రకం?

జ. ఉత్పత్తి దారుని రకం

104. ఒక తరగతిలో నాటకం గాని, వాగ్వాదం గాని జరిగే టప్పుడు విద్యార్థులు చాలా మంది శ్రోతలుగా ఉండి ప్రదర్శనను ఆనందిస్తారు. ప్రాజెక్టు పద్ధతిలోని ఏ రకం?

జ. వినియోగదారుని రకం

105. కొత్త కార్యకలాపాన్ని తీసుకోక, వెనుక నిర్వర్తించిన ఒక కార్యకలాపాన్ని మళ్లీ చేయించి ఆ పనిలో నైపుణ్యాన్ని పెంచడం ఇది ఏ రకమైన ప్రాజెక్టు?

జ. తర్ఫీదు చేసే రకం

106. ప్రాజెక్టు పద్ధతిలోని ఏ సోపానంలో ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో వారి వారి అభిరుచులకు తగిన ప్రాజెక్టులను ఎన్నుకోవడంలో సహాయపడాలి?

జ. ఎంపిక చేసుకోవడం

107. ప్రాజెక్టు పద్ధతి సోపానాల్లో అతి ముఖ్యమైంది?

జ. ప్రణాళికను నిర్వర్తించడం

108. ప్రాజెక్ట పద్ధతిలోని ఏ సోపానంలో ప్రాజెక్టులోని విభిన్న కార్యకలాపాలను తరగతిలోని విద్యార్థుల వ్యక్తిగత ఆసక్తుల ప్రకారం, సామర్థ్యాల ప్రకారం విభజించాలి?

జ. ప్రణాళికను నిర్వర్తించడం

109. ప్రాజెక్టు పద్ధతిలోని ఏ సోపానంలో విద్యార్థులు సమాచారాన్ని సేకరించడం, వివిధ భాషల్లో చదివి రాయడం, స్థలాలను, వ్యక్తులను సందర్శించడంలో ప్రాజెక్టుపూర్తయ్యే వరకు నిమగ్నులై ఉంటారు?

జ. ప్రణాళికను నిర్వర్తించడం

110. ప్రాజెక్టు పద్ధతిలోని ఏ సోపానంలో విద్యార్థులు తమ తప్పులను తెలుసుకొని పథకం ప్రకారం కార్యకలాపాలన్నీ నిర్వహించిందీ, లేనిదీ ఆత్మ విమర్శ చేసుకోవాలి?

జ. ఉపయుక్తత లేదా మూల్యాంకనం

111. మనోవైజ్ఞానిక శాస్త్ర సంబంధమైన అభ్యసనా సూత్రాల ప్రకారం సంసిద్ధత సూత్రం, అభ్యసనా సూత్రం, ప్రయోజనా సూత్రం ప్రకారం ఏ పద్ధతిలో ప్రాజెక్టు నిర్వహణ జరుగుతుంది?

జ. ప్రాజెక్టు పద్ధతి

112. ప్రజాస్వామ్య జీవన మార్గానికి శిక్షణనిచ్చేది?

జ. ప్రాజెక్టు పద్ధతి

113. ఆత్మ విశ్వాసాన్ని, అంతర్గత క్రమశిక్షణను పెంపొందించేది?

జ. ప్రాజెక్టు పద్ధతి

114. విద్యార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని, ఆలోచనను, విమర్శనాత్మక, నిర్మాణాత్మక శక్తులను పెంచుతోంది?

జ. ప్రాజెక్టు పద్ధతి

115. కాలయాపనతో కూడుకుంది, అందుబాటులో లేనిది ఖర్చుతో కూడుకుంది అనే పరిమితులు గల పద్ధతి?

జ. ప్రాజెక్టు పద్ధతి

116. సాంఘిక అధ్యయనాల విషయాలకు సంబంధించిన ప్రాథమికమైన లేదా అసలైన వనరులతో విద్యార్థులకు పరిచయం కలిగించి ఆ పరిచయానుభవం నుంచి విద్యార్థులు స్వయంగా విషయ గ్రహణ చేసుకోవడానికి అవకాశం కలిగించే పద్ధతి?

జ. మూలాధారాల పద్ధతి

117. ఏ పద్ధతిలో ఆధారాలను వెతికి, పరిశీలించి, పరీక్షించి బోధించడం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు కలుగుతాయి?

జ. మూలాధార పద్ధతి

118. మూలాధారాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. మూడు

1. పురావస్తు సంబంధమైన ఆధారాలు 2. లిఖిత ఆధారాలు

3. మౌఖిక సంప్రదాయాలు- జానపద విజ్ఞానం, పూర్వగాథలు, ఆచారాలు, సంప్రదాయాలు

119. చిరస్మారకాలు, శాసనాలు, నాణేలు, ఇవి ఏరకమైన ఆధారాలు?

జ. పురావస్తు ఆధారాలు

120. కోటలు, భవనాలు, శిథిలాలు, ఉపకరణాలు, ఆయుధాలు మొదలైనవి ఏ ఆధారాలు?

జ. చిరస్మారకాలు(పురావస్తు సంబంధమైన)

121. అశోకుని శిలాశాసనాలు, రాయి, ఇనుము, రాగి, ఫలకాల మీద లేఖనాలు ఏ ఆధారాలు

జ. శాసనాలు(పురావస్తు సంబంధమైన)

122. వివిధ రాజుల వారి వంశాలు, ఒక దేశం చరిత్రను గ్రహించడానికి ఉపకరమైన ఆధారాలు?

జ. నాణేలు

123. మత వాఙ్మయం, లౌకిక వాఙ్మయం, విదేశస్థుల రచనలు, రికార్డు మొదలైనవి ఏ ఆధారాలు?

జ. లిఖిత ఆధారాలు

124. వేదాలు, రామాయణం, భారతం ఏ ఆధారాలు?

జ. మత వాఙ్మయం

125. కాళిదాసు నాటకాలు, విశాఖ దత్తుని మృచ్ఛకటికం, కౌటిల్యుని అర్థ శాస్త్రం మొదలైన ఏ ఆధారాలు

జ. లౌకిక వాఙ్మయం

126. మెగస్తనీసు రాసిన ఇండికా, ఫాహియాన్, హుయాన్‌త్సాంగ్ రచనలు?

జ. విదేశీ రచనలు(లిఖితమైన)

127. రాత పత్రాలు లేదా ముద్రిత రికార్డులు, నివేదికలు, దినచర్య పుస్తకాలు, ఉత్తరాలు, ఒప్పందాలు, శాసనాలు, వార్తాపత్రికలు, లెక్కల పుస్తకాలు మొదలైనవి ఏ ఆధారాలు?

జ. ఇతర రచనలు లేదా రికార్డులు(లిఖితమైనవి)

SAKSHI

128. జానపద విజ్ఞానం, పూర్వ గాథలు, ఆచారాలు, సంప్రదాయాలు ఏ ఆధారాలు?

జ. మౌఖిక సంప్రదాయాలు

129. మూలాధారాలను ఎలా వర్గీకరించొచ్చు?

జ. ప్రాథమిక, ద్వితీయ పక్ష ఆధారాలుగా

130. ప్రాథమిక ఆధారాలకు మరో పేరు?

జ. మౌలిక ఆధారాలు

131. ప్రత్యక్ష భౌతిక అవశేషాలుగాను లేదా ప్రత్యక్ష వ్యక్తీకరణలుగా లేదా ముద్రలుగా కనిపిస్తాయి. ఇవి ఏరకమైన ఆధారాలు?

జ. ప్రాథమిక ఆధారాలు

132. అవశేషాల ఉదాహరణలు?

జ. భవనాలు, చిరస్మారకాలు, నాణేలు, పరికరాలు

133. సాక్షాత్తు పరిశీలకులు సమర్పించిన నివేదికలు, రాజ్యాంగాల ఉత్తర్వులు, అధికార పత్రాలు, వాణిజ్య పత్రాలు, ఒడంబడికలు, అధికారిక ఆజ్ఞలు, న్యాయ శాఖవారి నిర్ణయాలు, వ్యక్తిగతమైన జ్ఞాపకాలు ఏ ఆధారాలు?

జ. ప్రత్యక్ష ఆధారాలు

134. సంఘటనలు జరిగినప్పుడు ప్రత్యక్ష అనుభవం పొందనివారు చేసిన రచనలు?

జ. ద్వితీయ పక్ష ఆధారాలు

135. గ్రంథాలు, జీవిత చరిత్రలు, భాష్యాలు, ప్రామాణిక గ్రంథాలు ఏ రకమైన ఆధారాలు?

జ. ద్వితీయ పక్ష ఆధారాలు

136. చిరస్మారకాలున్న ప్రదేశాలను, కోటలను, మ్యూజియమ్‌లను దర్శించడానికి ఏర్పాట్లు చేయడం?

జ. మూలాధారాలను పాఠానికి ముందు ఉపయోగించడం

137. పాఠం చెబుతున్నప్పుడు ప్రాథమిక లేదా ద్వితీయ పక్ష ఆధారాల నుంచి కొన్ని భాగాలను చదివి వినిపించడం ?

జ. మూలాధారాలను పాఠం మధ్యలో ఉపయోగించడం

138. ఏది వాస్తవిక స్థితిని సృష్టిస్తుంది. పాఠ్యాంశానికి వాస్తవికతను కలిగిస్తుంది బోధన ప్రభావాన్ని బలపరుస్తుంది?

జ. మూలాధారాలను పాఠం మధ్యలో ఉపయోగించడం వల్ల

139. దేని వల్లవిద్యార్థులు వారి పాఠ్యగ్రంథాల్లోని, ద్వితీయ పక్ష ఆధారాల్లోని తప్పులను కనిపెట్టగలరు, సరిచేయగలరు?

జ. మూలాధారాలను పాఠం తర్వాత ఉపయోగించడం వల్ల

140. విద్యార్థులను ప్రేరేపించి తమ సందేహాలను తీర్చుకోవడానికి, వివాదాస్పద విషయాల్లోని యథార్థం తెలుసుకోవడానికి తగిన మౌలిక ఆధారాలను పరిశీలిస్తారు?

జ. ప్రత్యక్షంగా చూపడం లేదా ప్రదర్శన వల్ల

141. మూలాధారాలను ఉపయోగించడం వల్ల విద్యార్థులలో దేన్ని కలిగించవచ్చు?

జ. వాస్తవిక భావాన్ని, విషయాత్మకతను

142. కార్యచరణ సంబంధాన్ని గ్రహించడంలోనూ, నిర్ణయాన్ని తీసుకోవడంలోను తగిన శిక్షణనిచ్చేది?

జ. మూలాధార పద్ధతి

143. సరిగా ఆలోచించడం, ఊహించడం, పోల్చడం, విశ్లేషణ చేయడం, పరిశీలించిన విషయాలనుంచి నిర్ధారణ చేయడం మొదలైన మానసిక చర్యలను పెంపొందించుకునే అవకాశాలనిచ్చేది?

జ. మూలాధార పద్ధతి

144. విశ్వసనీయమైన సాక్ష్యస్వభావాన్ని కలిగి ఉండేవి?

జ. మూలాధారాలు

145. సాంఘికాధ్యయనాల పరిశోధనలో విద్యార్థులకు ప్రవేశాన్ని కలిగించేది?

జ. మూలాధార పద్ధతి

146. సాంఘీకీకరణం చేసిన చర్చ?

జ. సమాజకీకృత కథనం

147. తరగతి గదిలో కథన ప్రక్రియ సామాజికీకృతం చేయడమే?

జ. సామాజకీకృత కథనం

148. ఎందులో విద్యార్థులు చొరవ తీసుకొని చర్చలు, గోష్టుల్లో పాల్గొని వివిధ పాఠ్యాంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించుకుంటారు?

జ. సామాజికీకృత కథన పద్ధతిలో

149. సామాజికీకృత కథనంలో విద్యార్థులు సహజ వాతావరణంలో చర్చలు జరుపుతారు, ప్రశ్నలు వేస్తారు, నివేదిస్తారు, పథకరచన చేస్తారు, ప్రకటనలు చేస్తారు, పనిచేస్తూ ఉంటారు అని చెప్పినవారు?

జ. యాకమ్, సింప్సన్

SAKSHI